



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 28 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08




## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో టీయూడబ్ల్యూజే అఖండ విజయం

### గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టుల సంబురాలు

హనుమకొండ, అక్షిత ప్రతినిధి : ఎంతో ప్రతిష్టాత్మకంగా, హెూరా హెూరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో టీయుడబ్ల్యూజే మద్దతుతో పోటీ చేసిన ఫ్రెండ్స్ ప్యానెల్ అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించింది. దీంతో హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు సంబురాలు జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని హైదరాబాద్ లో ఐజేయూ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఐజేయూ ..మిగతా 2లో



## పత్తిని దళారులకు విక్రయించొద్దు

### రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు

### మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు





దుబ్బాక, అక్షిత ప్రతినిధి : రైతులు తమ పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని మెదక్ ఎంపీ మాధవనేని  రఘువరన్ రావు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలంలోని హైమాదు నగర్ తిరుమల కాటన్ మిల్లులో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా సీసీ వద్దనే పత్తి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. పత్తిలో తేమ శాతం పరీక్షించే పరికరాలు అందుబాటులో ఉండాలని మార్కెట్ యార్డులో సరిపడా యంత్రాలు పరికరాలు సిబ్బంది నిరంతరం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సీసీఐ ప్రవేశపెట్టిన మ్యాపింగ్ విధానంతో రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ..మిగతా 2లో

## పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు

### 36 దుకాణాలకు 757 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, అక్షిత ప్రతినిధి : జిల్లాలోని 36 మద్యం దుకాణాల కేటాయింపు (లాటరీ పద్ధతి ద్వారా) ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించి, దుకాణాలను కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. సోమవారం ఐడి ఒసి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీసి దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 36 దుకాణాలకు గాను 757 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులకు ..మిగతా 2లో

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో 138 ఫిర్యాదులు స్వీకరణ

### అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్, అక్షిత బ్యూరో: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను  పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ..మిగతా 2లో

## లక్కీ డ్రాతో మద్యం దుకాణాల ఎంపిక

### 47 షాపులకు 991 దరఖాస్తులు

### కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్, అక్షిత ప్రతినిధి : జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపుకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని లక్కీ డ్రా ద్వారా 47 మద్యం షాపులను కేటాయించారు. మొత్తం 991 దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఒక్కో షాపుకు సంబంధించిన దరఖాస్తుల ఆధారంగా టోకెన్ నంబర్లు కేటాయించి ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు



**మొదటి పేజీ తరువాయి...**

అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రా అనంతరం లక్కీ డీప్ లో నెంబర్లు వచ్చిన వారు లైసెన్స్ ఫీజులో 1/6 వంతు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో మద్యం దుకాణాలకు డ్రా ప్రక్రియ పూర్తి అయిపోయినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్ ఇతర అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు138 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రాతో మద్యం దుకాణాల ఎంపిక




**మొదటి పేజీ తరువాయి...**

దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా డ్రా తీశారు. డ్రా ప్రారంభం నుండి ముగింపు వరకు ఫోటో, వీడియో చిత్రీకరణ జరిపి, పూర్తి పారదర్శకతతో ప్రక్రియ పూర్తి చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా డ్రా కొనసాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాగింది. లక్కీ డ్రాలో ఎంపికైన వారికి నిర్ణీత లైసెన్స్ ఫీజు చెల్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేదికపైనే కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్, ఎక్సైజ్ సిబ్బంది, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో టీయూడబ్ల్యూజే

# అఖండ విజయం

**మొదటి పేజీ తరువాయి...**

ఘన విజయానికి ఎంతో కృషి చేసి ప్యానల్ ను గెలిపించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విషసర్పాలన్నీ ఏకమై, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, చారిత్రాత్మక తీర్పుతో చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పి, ఫ్రెండ్స్ ప్యానెల్ మొత్తాన్ని అనూహ్య మెజారిటీ తో గెలిపించిన హైదరాబాద్ జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే పట్ల ఉన్న విశ్వాసాన్ని, అభిమానాన్ని చాటుకున్న హైదరాబాద్ జర్నలిస్టులకు వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యుల విశ్వాసాన్ని వమ్ముచేయకుండా, వారి రుణాన్ని తీర్చుకోడానికి నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య,




కోశాధికారి బోల్ల అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణుమాధవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పివి. మదన్ మోహన్, గడ్డం కేశవమూర్తి, పిన్నా శివ కుమార్, యూనియన్ నాయకులు సిహెచ్ సోమ నర్సయ్య, కంచ కుమారస్వామి, మాదం రజినీకుమార్, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తిని దళారులకు విక్రయించొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

చూడాలని అధికారులకు సూచించారు. అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసి సిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీ సుగ్రీ, తాసిల్దార్ చంద్రశేఖరరావు, బిజెపి మండల అధ్యక్షులు లావణ్య నరసింహారెడ్డి, నాయకులు కిషన్, భూపాల్, స్వామి గౌడ్, లక్ష్మణ్, గణేష్, ముత్యాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డా.వూటుకూరి శేషారత్నకుమారికి విద్యారత్న అవార్డు-2025

**బ్రెయిన్ ఓ విజన్ అవార్డ్స్-2025 వారి సౌజన్యంతో**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి మండల పరిధిలోని బి.గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారికి భారత ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ వారి విద్యారత్న అవార్డు-2025లభించింది. ఈ అవార్డు గత 25 సంవత్సరాలుగా పరిశోధన మరియు విద్యారంగం యొక్క ఆదర్శప్రాయమైన సహకారాన్ని గుర్తించడం, సమాజం పట్ల అచంచలమైన నిబద్ధతతో విద్య మరియు సామాజిక కార్యక్రమాలలో సేవలు అదిస్తున్నందుకు గుర్తింపుగా డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారికి అక్టోబర్ 25, 2025న విద్యారత్న అవార్డు-2025 సగర్వంగా అందించబడింది. డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, టి హబ్ హైదరాబాద్, నాస్కామ్ మరియు బ్రెయిన్ ఓ విజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గణేష్ నాగ్ దొడ్డి మాట్లాడుతూ మా స్పాన్సర్ల సహకారం మరియు మద్దతుదారుల ఔదార్యంతో భారత ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు-2025కు డాక్టర్.వూటుకూరిశేషారత్నకుమారి ని ఆన్ లైన్ ఓటింగ్ లో 2.9లక్షల మంది పాల్గొనగా భారతదేశం లో 20 రాష్ట్రాల నుంచి వచ్చిన 3000 మంది నామినేషన్ లలో 12 కేటగిరీల్లో 250 మందికి అవార్డు రావడం జరిగిందని




చెప్పారు. విద్యా రంగంలో అంకితభావంతో పని చేసేవారిని ప్రోత్సాహకంగా అందించబడుతుందని ప్రోత్సాహాన్ని అందించడం లేదా ప్రేరేపించబడే పరిస్థితిని చూపినందుకు ప్రతిష్టాత్మకమైన భారత ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు -2025తో హైదరాబాద్ లో సత్కరించింది.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విద భారత ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు -2025 సాధించిన ప్రిన్సిపాల్ ను వర్చువల్ రియాలిటీ సిస్టమ్(విఆర్.ఎస్)ద్వారా అభినందనలు శు భాకాంక్షలు తెలియజేసారు.కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అరుదైన విషయంగా భావిస్తూ గతంలో కూడా ఇదే భారత ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డుల వారి ఆర్గనైజషన్ లో తమ కళాశాల ప్రిన్సిపాల్ కి ఉత్తమ అధ్యాపక, ద్రోణాచార్య అవార్డులు రావడం జరిగిందని అభినందన సభలో శుభాకాంక్షలు తెలియజేసారు. డాక్టర్.వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ సమాజం పట్ల తాను నిర్వహించిన బాధ్యతలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడంతో తన బాధ్యతలు ఇంకా ఎక్కువగా వ్యవహరించవలసిన అవసరం ఉంటుందని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్ యాకూబ్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ పాముల శేఖర్ బాబు, కళాశాల ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి.యన్ వి.కృష్ణారెడ్డి, కళాశాల ట్రిపుల్ ఈ విభాగాధిపతి కోట రామకృష్ణప్రసాద్, కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్ మీరాసాహెబ్, కళాశాల ఏఐ అండ్ యంయల్, ఏఐ అండ్ డియస్ విభాగాధిపతి డాక్టర్ తోటకూర వీరన్న, మెకానికల్ విభాగాధిపతి ఇంజనీరింగ్ వి. వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు. ఈ భారత ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు -2025 సాధించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారిని కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్,విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# లక్కీ డ్రాతో మద్యం దుకాణాల కేటాయింపు

**కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియలి**

**పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు**

**ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా**

**భారీ పోలీసు బందోబస్తు**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. ఎక్సైజ్ మహబూబ్ నగర్,నారాయణ పేట జిల్లాలకు. 90 మద్యం షాపులకు గాను మొత్తం 2487 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఇందులో ఎస్టిలకు 3,ఎస్సి.లకు 10,గౌడ లకు 14 మద్యం షాప్ లు రిజర్వేషన్ కేటాయించారు

ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫోటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కల్లెక్టర్ కార్యాలయం తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు,ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎస్పిడి జానకి బందోబస్తు పర్యవేక్షించారు.లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, ఏ. ఈ.ఎస్ నర్సింహా రెడ్డి,మహబూబ్ నగర్ ఎక్సైజ్ సి.. ఐ.వీరా రెడ్డి, జడ్చర్ల సి. ఐ విప్లవ రెడ్డి, కోస్గి సి. ఐ.బాలకృష్ణ,నారాయణ పేట అనంతయ్య,టాస్క్ ఫోర్స్ సి. ఐ కవిత,సిఎస్ఐలు ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.

## ఎంజీఎం పై ఎందుకంత నిర్లక్ష్యం?



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వానికి జిల్లా అధికార యంత్రాంగానికి ఎంజీఎం హాస్పిటల్ పై ఎందుకంత నిర్లక్ష్యమని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రశ్నించారు. సుబేదారి ఆర్ట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ పేద ప్రజలకి వైద్య సేవలు అందించే ఎంజీఎం హాస్పిటల్ లో సరైన వైద్య సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కథనాలు మాధ్యమాలలో వస్తున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించినారు.

ఎంజీఎం లో వైద్య సదుపాయాల పైన డాక్టర్ల కొరత పైన అవినీతిపైన అనేక సందర్భాలలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం చూస్తుంటే ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లుగా కనపడుతుంది. గతంలో డాక్టర్ చంద్రశేఖర్ ఎంజిఎం సూపరిండెంట్ గా హాస్పటల్ ని చెక్కదిద్దే ప్రయత్నం చేశారు తనని రాజకీయ ఒత్తిడితో బదిలీ చేసిన తర్వాత ఎంజీఎం పరిస్థితి మరింత అద్వానంగా తయారైందని విమర్శించారు. ఎంజీఎం హాస్పిటల్ లోనే సరైన వైద్య సదుపాయాలు అందించలేని ప్రభుత్వం హాస్పటల్ ని నిర్వహించలేని వారు భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా పేదలకి వైద్య సేవలు ఎలా అందిస్తారనే అనుమానాలు కలుగుతున్నాయని అభిప్రాయపడినారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎంజీఎం లో పరిస్థితులు చక్కదిద్దాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ధారబోయిన సతీష్ ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 31న భువనగిరిలో నిర్వహిస్తున్న సాంస్కృతిక రంగ రాష్ట్ర స్థాయి

# కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** ఈనెల 31వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగా కార్యకర్తలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సమావేశను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ " గోడపత్రిక " ను సంఘం బాధ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ శ్రమజీవుల సేదము నుండి వారి యొక్క కష్టాలను మర్చిపోవడానికి ఆట, ఆట, మాట పుట్టుకొచ్చిందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అనేక అన్యాయాల పైన, పాలకుల మోసాల పైన, పేదలకు భూమి దక్కాలన్న, కూలీ పెరగాలన్న వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఒక్కడి కావడానికి, పోరాడడానికి చేయడానికి అనేక రకాలైన పాటలు, నాటికలు, జానపద కళారూపాలు ఉపయోగపడ్డాయని అన్నారు. నేటి మనువాద సంస్కృతిని ఎదుర్కోవడానికి , పాలకుల మోసాలను మరింత అధ్యయనం చేసి వ్యవసాయ కూలీలను, పేదలను చైతన్యం చేయడానికి సాంస్కృతిక రంగం కీలకమని దానికోసం రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 31న భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ రంగంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగం కళాకారులు, రచయితలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి

**మాజీ సర్పంచ్ ఎర్నేని**



**కోదాడ అక్షిత ప్రతినిధి** కార్తీక మాసంలో పట్టణ ప్రజలు చేసే పూజలు ఫలించాలని ప్రజలందరికీ పరమశివుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులు కలగాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం తెల్లవారుజామున కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలోని శివాలయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికతకు మారుపేరు కార్తీక మాసం అన్నారు. కార్తీక మాసంలో పూజలు పుణ్యస్నానాలు ఉపవాసాలు ఆచరిస్తే మానసిక ప్రశాంతతతో పాటు ఆయు ఆరోగ్యం కలుగుతాయని పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం అన్నారు సమాజ సంక్షేమానికే పూర్వీకుల ఆచారాలు ఉన్నాయని పేర్కొన్నారు అయ్యప్ప స్వాముల దీక్షలు విజయవంతం కావాలన్నారు అనంతరం అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు అయ్యప్ప స్వాములు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# 30న... రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.అర్జున్**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ఈనెల 30న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.అర్జున్ పిలుపునిచ్చారు.సోమవారం పటాన్‌చెరు పట్టణంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ దొంగ హామీలే అని నిరూపితమైందని,గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.78,150 కోట్ల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయన్నారు.(ప్రైవేటు కళాశాలల యజమానులు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, అవేదన వ్యక్తం చేశారు.ప్రైవేటు డిగ్రీ,పీజీ,ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలల బందుకు పిలుపునివ్వగానే ప్రభుత్వం రూ.1,200 కోట్లను విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇది విద్యార్థుల పట్ల వివక్షత అని మరో మారు రుజువైందన్నారు.విద్యారంగా సమస్యలు,పెండింగ్ స్కాలర్షిన్స్, ఫీజు రీయింబర్స్మెంట్లను తక్షణమే విడుదల వేయాలని డిమాండ్ చేస్తూ,ఈనెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ,పీజీ,ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలల తలపెట్టిన బందులో విద్యార్థులు,అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు శాంసంగ్ ఫిరోజ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### 7న ఇందిరాపార్క్ వద్ద నిరసన



**సుల్తాన్ బజార్, అక్షిత ప్రతినిధి :** పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో నవంబర్ 7వ తేదీన పదివేల మంది ప్రభుత్వ పెన్షనర్లతో ఇందిరాపార్కు వద్ద నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి. దామోదర్ రెడ్డి, సి. చంద్రశేఖర్ లు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం బడిచౌడిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2024 నుంచి రిటైర్డ్ అయిన పెన్షనర్లకు బెనిఫిట్స్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెన్షనర్లకు ఈహెచ్ఎస్ సదుపాయాన్ని కల్పించాలన్నారు. కరువు భత్యం పిఆర్సి అమలు చేయాలని కోరారు. తమ సమస్యలపై ఎన్నోసార్లు మంత్రులకు, ఇతర ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించిన, నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. నగదు రహిత వైద్య సేవలు కల్పిస్తామని, మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించి, నెలలు గడుస్తున్న నేటి వరకు నగదు రహిత వైద్యం పెన్షనర్లకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై హైపర్ కమిటీ వేసి వెంటనే నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కోశాధికారి పి. పెంటయ్య, కార్యదర్శి శ్యాం రావు, అసోసియేట్ అధ్యక్షులు విశ్వనాథం, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీనరసింహ, జాయింట్ సెక్రెటరీ గంగారెడ్డి, శంకర్ రెడ్డి, ఈశ్వరయ్య, ప్రహ్లాద రావుతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ , మేడ్చల్ సంగారెడ్డి భువనగిరి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 7వ తేదీన ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష చేపట్టనున్నట్లు చెప్పారు. సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాధ్ విజయం ఖాయం

**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** ఓ.వై.సి జూబ్లిహిల్స్ లో మీ ఎత్తుగడలు చెల్లవు

ఓ.వై.సి జూబ్లిహిల్స్ లో మీ ఎత్తుగడలు, మోసాలు ఇక చెల్లవంటే చెల్లవు అని అంటున్న షేక్‌పేట స్థానిక ముస్లీం యువకులు మహిళలు ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న ఏఐఎంఐఎం పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీని అక్కున చేర్చుకుంటున్న స్థానిక మైనారిటీ మహిళలు, యువ నాయకులు. బస్తీ ప్రజలు గోపీనాథ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని నెమరు వేసుకుంటూ "ఆపద వస్తే నేనున్న" అని చెప్పిన గోపీనాథ్ కుటుంబం ఇప్పుడు కష్టాల్లో ఉన్నందున ఆయన కుటుంబానికి ప్రస్తుతం మేము అండగా ఉంటామని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో నమ్మ పలుకుతున్నారు. సోమవారం ప్రచార కార్యక్రమంలో స్థానికులతో పాటు మణికొండ, ముషీరాబాద్ నాయకులు పాల్గొన్నారు.

**బూత్ 24 లో స్థానికులు:** జీషాన్, సన్నీ, రమేష్, సంపత్, రూపా, బిందు, అనుషా, అంజలి, శ్రీకాంత్, టోనీ, కామర్, ఆనంద్.

**బూత్ 25 లో స్థానిక నాయకులు:** రవికుమార్, అశోక్, ఎండి ఫయాజ్, డాన్ శీను, దస్తగిరి.

**ముషీరాబాద్ నాయకులు:** ఎస్టీ ప్రేమ్, బి. కిరణ్ కుమార్.

**మణికొండ నాయకులు:** జనరల్ సెక్రటరీ గుట్టమీద నరేందర్, షేక్ అరీఫ్, యాలాల కిరణ్,



ఎం. బాబురావు, ఎం. సుమన్.

**బూత్ 26 లో స్థానికులు:** వాసవి, స్వప్న, పుష్ప, అంకమ్మ, రాధిక.

**సీనియర్ నాయకులు:** ప్రభు, ఆరీఫ్ మహమ్మద్, సుమనలిని, మహేందర్, చెరుకూరి బాలాజీ, రేఖ.

**బూత్ 29 లో స్థానికులు:** వెంకటేష్, రాములు, కృష్ణ, యాదగిరి, ప్రభాకర్.

**సీనియర్ నాయకులు:** వెంకటేష్, శకీలా రెడ్డి, కుంబగళ్ళ ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్.

**బూత్ 30 లో స్థానికులు:** అశోక్ కుమార్, మల్లేష్, బి. రాజు, యాదవ్ రావు, ఎం. వెంకటయ్య.

**సీనియర్ నాయకులు:** శ్రీకాంత్ ఏర్పుల, నవీన్ ఆలశ్యం, ఎస్. మూర్తి, ఎస్. యాదగిరి. ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ పాల్గొన్నారు.

ఈసందర్భంగా. వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఏదో ఉద్ధరిస్తునని నమ్మి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువస్తే ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేషమని జూబ్లీహిల్స్ ఓటర్లు వాపోతున్నారని మండిపడ్డారు. తెలంగాణాలో తిరిగి భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే పేదల బ్రతుకులు బాగుపడుతాయాన్ని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోరు ప్రచారంలో నియోజకవర్గ ప్రజలు గులాబీ పార్టీకి జేజేలు పలుకుతున్నారని ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు పద్యమని వారు దేమాను వ్యక్తం చేశారు.

## గీతంలో మాలిక్యులర్ మోడలింగ్‌పై కార్యశాల...

### ప్రధాన శిక్షకుడిగా అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులోని పరిశోధనా స్కాలర్లు,బి.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థుల కోసం మాలిక్యులర్ మోడలింగ్,వర్చువల్ స్క్రీనింగ్ అనే అంశంపై రెండు రోజుల ఆచరణాత్మక వర్క్ షాపును ప్రారంభించింది. పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్ ఈ కార్యశాలకు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. మాలిక్యులర్ మోడలింగ్,ఔషధ పరిశోధన కోసం సమగ్ర వేదిక అయిన మోల్ సాఫ్ట్ ఐసీఎం గురించి ఆయన లోతైన పరిచయాన్ని అందించారు. మోల్ సాఫ్ట్ పరిణామ క్రమం,దాని ప్రపంచ, జాతీయ వినియోగాదారుల వివరాలు,ఐసీఎం ప్రో ఫంక్షనాలిటీలు,పాకెట్ డిసిప్లే (చిన్న ప్రదర్శన), ఐసీఎం–వీఎల్ఎస్,3డి లిగాండ్ ఎడిటర్ పరిచయం,అధునాత ఏఐ–ఎంఎల్ ఆధారిత సాధానాలు వంటి కీలక అంశాలను ఆయన వివరించారు. స్కోరింగ్ ఫంక్షన్లు, ఆర్టీసీఎన్ఎన్ స్కోర్, ప్రేరిత–ఫిట్ డాకింగ్,ఇతర అత్యాధునిక విధానాలతో సహా ఐసీఎం టెక్నాలజీ గురించి కూడా ఆయన విడమరచి చెప్పారు. త్వరలో నిర్వహించనున్న మోల్ సాఫ్ట్ ఇండియా యూజీఎం 2025లో పాల్గొనమని విద్యార్థులను డాక్టర్ సర్దార్ ఆహ్వానించారు. ఇందులో పోస్టర్ ప్రజెంటేషన్ పోటీ ఉంటుందని,విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేస్తామని డాక్టర్ సర్దార్ తెలియజేశారు. ఐసీఎం సాధనాల సాయంతో వారి పరిశోధనలను ప్రదర్శించమని ఆయన పాల్గొనేవారికి ప్రోత్సహించారు.

కంప్యూటేషనల్ డ్రగ్ డిస్కవరీలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడం,పరిశ్రమ–ప్రముఖ మాలిక్యులర్ మోడలింగ్ టెక్నాలజీలకు విలువైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా ఈ కార్యశాలను నిర్వహిస్తున్నారు.

## సిసి రోడ్డు నిర్మించాలని కలెక్టర్ కు వినతి...

### ఇస్నాపూర్ మున్సిపల్ తేజా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి

### ప్రజలకు ఇబ్బందుల గురిచేస్తున్న తేజా వెంచర్ పక్కన ఉన్న వైన్స్ ను తొలగించాలి డిమాండ్

### సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని తేజా కాలనీలో వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలనీ సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం తేజా కాలనీ ఏర్పడిందని కానీ ఇప్పటివరకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కాలనీలో ఇంటర్నల్ సిసి రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వర్షం పడినప్పుడు గుంతలలో నీరు నిలవడంతో ప్రజలు ఎటువైపు వెళ్ళాలో అర్థం కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

ఇస్నాపూర్ మున్సిపల్ లో కోట్ల రూపాయల ఆదాయం ఉన్న ఎందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం లేదని ప్రశ్నించారు. వెంటనే ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని తేజా కాలనీ,లక్ష్మీ నగర్,కావ్య కాలనీ,ఇందిరమ్మ కాలనీ,ఓడిఎఫ్ కాలనీలలో ఇంటర్నల్ సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. తేజా కాలనీ గేటు వద్ద ఉన్న వైన్స్ షాప్ వల్ల ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని సెకండ్ షిఫ్ట్,నైట్ షిఫ్ట్ వెళ్లే సందర్భంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలనీ లోపలికి వెళ్లే డివైడర్ మధ్యన మందు బాబులు కూర్చొని దర్జాగా మందు తాగుతుండడం వల్ల కాలానికి వెళ్లే వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నల్లగండ్ల రాజు,నారాయణ,నర్సింలు, యాదగిరి,కృష్ణులు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్‌పై దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదు ?



**ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా..**

**విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులు చేస్తే వారికి చట్టాలు వర్తించవా..?**

**నవంబర్ 1న హైదరాబాద్ లో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహిస్తున్నాం.**

**సిజే గారిపై దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ చేపట్టే ఈఆత్మగౌరవ ర్యాలీకి దళితులతో పాటుగా న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున తరలి రండి.**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.**

**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా..? అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ కు మౌనం ఎందుకు..? కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు, కోర్టు ధిక్కరణ కింద శిక్షలు ఎందుకు పడవని అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. శంషాబాద్ నందు గల టౌన్ స్పేర్స్ స్టే హొటల్ నందు మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... " సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నేటికి 20 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? తను దళితుడు కాబట్టే స్పందించా ల్సిన రాజ్యాంగ వ్యవస్థలు కూడా మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. హర్యానాలో ఒక లాయర్ కు జడ్జికి వాగ్వివాదం జరిగితే జడ్జిని అమర్యాదగా మాట్లాడినందుకే అతనిపై సుమోటో కేసు పెట్టి చర్యలు తీసుకుంటున్నప్పుడు, ఇక్కడ సీజే మీద బూటుతో దాడుచేసిన కూడా కేసులు, అరెస్టులు లేవని గుర్తుచేశారు. దేశ ప్రధాని కాంచి మొదలుకుంటే, ప్రతిపక్ష కాంగ్రెస్ అగ్ర నేతలు, దేశవ్యాప్తంగా దాడి ఘటనను ఖండించారని, ఈ ఘటన అనాగరికమైనది ఐనా అరెస్టులు, చట్టపరమైన కేసులు లేవని, దీనికి కారణం సీజి దళితుడు కావడమేనని మండిపడ్డారు. దాడిని ఖండించిన వాళ్లు కండన వరకే పరిమితమై అరెస్టుకు, కేసులు పెట్టాలని డిమాండ్ చేయక పోవడం ఆంతర్యం ఏమిటని..? ఈ ద్వంద్వ విధానాలతో దళితుల అస్తిత్వము ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని అన్నారు. విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులకు దిగితే చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు.

అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన, న్యాయ వ్యవస్థ మీద, రాజ్యాంగ స్ఫూర్తి మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.

దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు. అందుకే గవాయి గారిపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు. కానీ 20 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి. నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి. అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు. చీఫ్ జస్టిస్ గవాయి గారిపై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు అలాగే న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 1న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి సెక్రటేరియట్ పక్కకు ఉన్న గల పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన మహా ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు.

ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఎమ్మార్పీఎస్అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, ఎంఎస్పి శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకరరావు మాదిగ,రత్నం మాదిగ, బక్కని రవి మాదిగ, ఎర్ర కృష్ణమాదిగ, రాంచందర్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ,గణేష్ మాదిగ, శంషాబాద్ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ, ఆనంద్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, సురేష్ మాదిగ,ప్రవీణ్ మాదిగ, రాజు మాదిగ,నిఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి పత్రం.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, నవోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ లోని రోడ్డు డ్రైనేజీ రిటర్నింగ్ వాల్ సమస్యను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే మార్కం డేయ నగర్ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. చూడాలని, ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో రిటర్నింగ్ వాల్ విషయంలో ఏ విధంగా రాజీ పడకుండా పనులు త్వరిత గతిన పూర్తి చేసి.. ప్రజా సౌకర్యార్థం సహకరించాలని, రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి ఈ ఈ నరేందర్ కి తెలియ జేయడం జరిగింది. ఇప్పటికే కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థలు బాగు చేశామని, ఇంకా ఏమైనా పూర్తికాని పనులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఎమ్మెల్యే గుర్తు చేశారు. తమ సమస్యకు వెంటనే స్పందించి పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ కార్యక్ర మంలో మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్,ప్రధాన కార్యదర్శి శ్యాం కుమార్, మాజీ అధ్యక్షులు సలహాదారులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ, గద్దె యాదగిరి, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్,యూత్ సభ్యులు యాదగిరి, భాస్కర్, బాత్కు విజయకుమార్,కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి విద్యార్థులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన ఫిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (98 )ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (53) రెవెన్యూ శాఖకు (45 )ఫిర్యాదులు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# యల్లారెడ్డిగూడెం చెరువుని కాపాడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు



**నార్కట్ పల్లి, అక్షిత న్యూస్:** సోమవారం రోజున నిర్వహించిన జిల్లా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సోమ సముద్రం చెరువు పై జరుగుతున్న 50 ఎకరాల ప్రభుత్వ భూమి చెరువు శిఖం ఆక్రమణల గురించి అదేవిధంగా చెరువులో వెంచర్ చేసి కడీలు పాతుతున్న నేపథ్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి నాయకులు వాడపల్లి నవీన్ ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ ఫిర్యాదు పై అడిషనల్ కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు తక్షణమే విచారణ చేసి, చెరువు భూమిని కాపాడే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గ్రామ చెరువు ప్రాణాధారం రైతులకు నీరు, పశు వులకు తాగునీరు, ప్రకృతికి ఆభరణం. అందరం కలిసి చెరువును రక్షించుకోవాలని ఎవరైనా చెరువులో ఆక్రమణకు ప్రయత్నిస్తే, గ్రామ ప్రజలు ఒక్కటై ఎదిరించాలని చెరువు కాపాడితే ఊరు నిలుస్తుంది, జీవం నిలుస్తుందని గ్రామ ప్రజలు అందరం చేతులు కలిపి, చెరువును శాశ్వతంగా రక్షించే దిశగా ముందడుగు వేయాలని. గ్రామంలో ఉన్న ప్రజలందరు బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రకృతి సంపద సురక్షితంగా ఉంటుందని అన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని డీఈఓకు వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని 6వార్డ్ ఇందిరమ్మ కాలనీ ఏర్పాటై సుమారు 20 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో బడుగు బలహీన వర్గాల చెందిన పిల్లలు చదువుకునేందుకు బైపాస్ రోడ్డు దాటి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన పరిస్థితి నెలకొందని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కాలనీలో సుమారు 2,000 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీ చెందిన పిల్లల విద్య కోసం వెంటనే ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారని స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్తు చేస్తున్నారు. పాఠశాల ఏర్పాటు విషయమై పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ని కలిసి ప్రభుత్వ పాఠశాల తక్షణమే ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం గ్రీవెన్స్ డే లో భాగంగా నల్గొండ డీఈఓ బిక్షపతికి 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటకృష్ణ ,పల్లె భాస్కర్, రాచూరి బిక్షం, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ లు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం

**నిర్మల్‌లో మెగా రక్తదాన శిబిరం**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది.జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ స్వయంగా రక్తదానం చేసి సిబ్బంది, ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమెతో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్ కూడా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడంతో నలుమూలల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి రక్తదానంలో పాల్గొన్నారు. వ్యాపారవేత్తలు, రైతులు, ఆటో యూనియన్లు, యువత, అలాగే సిబ్బంది సహా వివిధ వర్గాల వారు ఉత్సాహంగా స్పందించారు. ఇప్పటి వరకు 350 మందికి పైగా రక్తదానం చేశారు.ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ "ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం అంటే కొత్త జీవితం ఇవ్వడమే. ప్రతి రక్తపు బొట్టు ఒక ప్రాణాన్ని కాపాడుతుంది," అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, మెడికల్ సిబ్బంది, టెక్నీషియన్లు, పోలీసులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం షాపుల డ్రా

**3,922 దరఖాస్తులు ు 88 అదృష్టవంతుల ఎంపిక**

**సీసీటీవీ, వీడియో రికార్డింగ్‌తో భద్రత కట్టుదిట్టం**



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి.** జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం సోమవారం చేపట్టిన డ్రా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ .... రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా లైసెన్సుల కేటాయింపు పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపట్టామని తెలిపారు. అభ్యర్థుల ఒదరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ పద్ధతిలో డ్రా నిర్వహించామని పేర్కొన్నారు. ప్రతి దశలోనూ మానవ జోక్యం లేకుండా, సీసీటీవీ పర్యవేక్షణ, వీడియో రికార్డింగ్, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో కార్యక్రమం నిర్వహించారని వివరించారు. ఉదయం 11 గంటలకు



ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ముగిసింది. జిల్లాలో మొత్తం 3,922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు.

ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత గడువులో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల ఏర్పాటుకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం సూచించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమ మద్యం విక్రయం, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై కొనసాగుతున్న ప్రత్యేక దాడులు, సర్వేలను మరింత బలోపేతం చేస్తామని కలెక్టర్ తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రజలు కూడా ఇలాంటి అక్రమ చర్యలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. డ్రా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అభ్యర్థులు, అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, ఎక్సైజ్ సూపరెంటెంట్ జానయ్య,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్, ఎక్సైజ్ సిఐలు, సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బారిష్ పూజ చేస్తే వర్షంలా పెట్టిన డబ్బుకు రెట్టింపు..

**బారీష్ పూజ చేస్తే కోట్లు వరదల వస్తాయంటూ**

**అమాయకులకు బురుడి కొట్టిన ఘరానా ముఠా..**

**అర్ధరాత్రి పూజలు ప్రసాదంలో మత్తుమందు ఇచ్చి డబ్బుల తో పరార్..**

**బాధితుడి ఫిర్యాదుతో వెలుగులోకి ఘరానా మోసగాండ్ల ముఠా..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో:** బారీష్ పూజ చేస్తే వర్షంలా డబ్బులు వరద రూపంలో పెట్టిన డబ్బుకు రెట్టింపు ఆదాయం వస్తుందంటూ బురిడీ కొట్టి ప్రసాదంలో మత్తుమందు ఇచ్చి డబ్బుతో ఉడాయిస్తూ ఘరానా మోసానికి పాల్పడునున్న ముఠా సభ్యులను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కు నెట్టిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ...దుండిగల్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించిన మేడ్చల్ డిసిపి ఎన్. కొటిరెడ్డి,పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం అమాయకులను నమ్మించి బారీష్ పూజ చేస్తే వర్షంలా పెట్టిన డబ్బుకు రెట్టింపు వస్తుందంటూ కోట్లు కోళ్ల గొట్టేందుకు ఘరానా మోసానికి పాల్పడుతున్న సంఘటనలో నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపాడు,ఈ నేపథ్యంలో గండిమైసమ్మ చౌరస్తా మహావీర్ కాంప్లెక్స్ లో ఉండే బసవరాజ్ ను




నమ్మించి ఈ నెల 18న 3.30 గంటలకు పూజ చేసేందుకు ఒప్పించారన్నారు,పూజలో పెట్టిన డబ్బుకు బారీష్ రూపంలో రెట్టింపు వస్తుందంటూ నమ్మబలకడంతో 25 లక్ష్యలు పూజలో పెట్టినట్లు ఆయన తెలిపాడు,పూజ అనంతరం ప్రసాదంలో మత్తుమందు కలిపి ఇవ్వగా తీసుకున్న బాధితులు సృహకోల్పోయాక 25 లక్ష్యలతో నిందితులు ఉడాయించినట్లు తెలిపాడు,ఈ నెల 21న బాధితుడు ఫిర్యాదు చేయడంతో మేడ్చల్ ఏసీపీ సిహెచ్ శంకర్ రెడ్డి,మేడ్చల్ సీసీఎస్ ఏసీపీ వై నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో దుండిగల్ సిఐ పి.సతీష్ డిఐ బాల్ రెడ్డి,మేడ్చల్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ కిరణ్ తో బృందాన్ని ఏర్పాటు చేసి గండిమైసమ్మ చౌరస్తాలో ఈ నెల 26న అరెస్ట్ చేసినట్లు తెలిపాడు,నలుగురు నిందితులు నిజామాబాద్ జిల్లా కు చెందిన సోఫా




మేకర్ గా పనిచేస్తూ బహదూర్ పురలో ఉంటున్న మహమ్మద్ ఇఫ్రాన్(44) ను కామారెడ్డి జిల్లాకు చెందిన ఫిల్మ్ ఆర్టీ గా పనిచేస్తున్న గూగోలోత్ రవీందర్(40) ని,మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ సాయి బాబా నగర్ కు చెందిన కవిరా సాయి బాబా (41)ని,ఖైతాబాద్ కు చెందిన ఠాకూర్ మనోహర్ సింగ్ (39) ని అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపిస్తున్నట్లు తెలిపాడు, ప్రధాన నిందితుడు అబ్దుల్ కయ్యూమ్ పరారీలో ఉన్నట్లు తెలిపాడు,నిందితుల నుండి 8 లక్ష్యల 50 వేల నగదు ఎయిర్ గన్,ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపాడు.

**పలు సెక్షన్ల కింద కేసు నమోదు**

నిందితులపై క్రైమ్‌నంబర్. 1043/2025,అండర్ సెక్షన్ 123,318(3),303(2) రెడ్ విత్ 3(5) బి ఎన్ ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ప్రధాన నిందితులు కయ్యూమ్,మహమ్మద్ ఇఫ్రాన్ లు పలు కేసుల్లో నిందితులన్నాడు...

# సంగెం భీమలింగేశ్వరుని మహిమలు అత్యద్భుతం

**ప్రతి ఏటా కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానాలు**

**భీమలింగాన్ని పూర్తిగా ఆలింగనం అసాధ్యం..**

**అభివృద్ధికై చర్యలు చేపడుతున్న గ్రామస్తులు**



**వలిగొండ/అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలంలోని, సంగెం గ్రామ శివార్లలో, మూసీ నది మధ్యలో వెలిసిన భీమలింగం అత్యంత మహిమాన్వితమైనదిగా ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రానికి ఎన్నో అద్భుతాలు ఉన్నట్టుగా భక్తులు దృఢంగా నమ్ముతున్నారు. హైదరాబాద్ నుండి సుమారు 60 కిలోమీటర్ల దూరంలో (లేదా దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో), భువనగిరి నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రదేశం, ఆధ్యాత్మికంగానే కాకుండా పర్యాటక పరంగా కూడా విశేష ప్రాముఖ్యతను సంతరించుకుంది.

మరో అద్భుతం ఏమిటంటే, ఈ భీమలింగం మూసీ నది మధ్యలో ఉన్నప్పటికీ, ఎంత పెద్ద వరదలు వచ్చినా, భారీ వర్షాలు కురిసినా, ఇది ఎప్పుడూ పూర్తిగా మునిగిపోదట. దీని పైన నీరు ఎప్పుడూ నిండదని, ఇది మునిగిపోయే రోజు కచ్చితంగా రాదని భక్తులు, స్థానికులు దృఢంగా నమ్ముతారు. ఈ శివలింగం మొత్తం మునిగిపోతే చుట్టుపక్కల ఊర్లు మునిగిపోతాయని, ఏదైనా అనర్థం జరుగుతుందని ఇక్కడి వాళ్ళు విశ్వసిస్తారు. కానీ ఇది ఎప్పుడూ జరగలేదంటే, ఇది శివుడి అపారమైన కృపకు, ఆయన స్థిరత్వానికి నిదర్శన మని పండితులు వివరిస్తారు.

**ప్రతి ఏటా కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు**

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కార్తీక మాసంలో భీమలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు జరిపి శివపార్వతుల కళ్యాణాన్ని సైతం జరుపుతున్నారు. భక్తులు మొదటగా లింగాన్ని పాలతో కడిగి విభూదితో మొత్తం రుద్ది పూజిస్తే పూజిస్తారు. అనంతరం టెంకాయలు కొట్టి తమ మనసులోని కోరికలను స్వామివారికి విన్నవిం చుకుంటారు.

**గ్రామస్తుల సహకారంతో రోడ్డు నిర్మాణానికి చర్యలు**

భీమలింగేశ్వర క్షేత్రం చుట్టూ పచ్చని పొలాలు,





చల్లని గాలులు వీస్తూ, మూసీ నది ప్రవాహంతో వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా, ప్రశాంతంగా ఉంటుంది. ఇది మూడు నదుల సంగమంలో ఉందని కూడా చెప్పబడింది. అయితే, ఈ క్షేత్రాన్ని ఎండాకాలంలో మాత్రమే పూర్తిగా దర్శించు కోగలుగుతాం. మిగిలిన సమయాల్లో, ముఖ్యంగా వర్షాకాలంలో, నీటి ప్రవాహం చాలా ఎక్కువగా ఉండటం వల్ల అక్కడికి చేరుకోవడం చాలా కష్టం. ఒకప్పుడు ఈ లింగం వరకు వెళ్ళడానికి దారి ఉండేది కాదట, ప్రజలు నది ప్రవాహం వల్ల కష్టపడేవారట. ఇప్పుడు మాత్రం రోడ్డు వేయడం వల్ల భక్తులు సులభంగా చేరుకోగలుగుతున్నారు. అయినప్పటికీ, భారీ వర్షాలు వచ్చినప్పుడు నదిలో నీరు ఉప్పొంగి, ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల ఈ రోడ్డు గుండా కూడా వెళ్లడం కష్టమని, లింగాన్ని దర్శించడం సాధ్యం కాదని గ్రామవాసులు పేర్కొన్నారు

**భీమలింగేశ్వరుని మహిమ అత్యద్భుతం:సంగెం గ్రామస్తులు**

ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ భీమలింగేశ్వర స్వామి క్షేత్రం అపారమైన శక్తిని, మహిమను కలిగిన ప్రదేశం అని అందుకోసం శివలింగం చుట్టూ సీసీ రోడ్డును వేయించి భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్మాణం పనులను త్వరలోనే చేపడుతామని తెలిపారు. అదేవిధంగా ఈనెల 27వ తారీకు నుండి నవంబర్ 20వ తారీకు వరకు జరిగే కార్తీకమాస ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో హాజర అవ్వాలని కూడా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీసర్ల రామ్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాదరాజు ఉమా బాల నరసింహ, నోముల జంగారెడ్డి, కాసుల కృష్ణ, మురళీధర్ రెడ్డి వాసుదేవా రెడ్డి మల్లారెడ్డి, బద్దం రాఘవేంద్రారెడ్డి వరికుప్పల మల్లయ్య, నరసింహ, కిరణ్ రెడ్డి, రావు వెంకట్ రావు మండ సాయి కుమార్ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# కమిషన్ల కోసం పనిచేసే మంత్రులను భర్తరఫ్ చేయాలి

**3 నెలల్లో ప్రభుత్వం కూలిపోవడం ఖాయం**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిచివస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారు**

**తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో కమిషన్ల కోసమే పనిచేసే మంత్రులను బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర సోమవారం ఖమ్మం చేరుకుంది. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయని వారు నేడు మంత్రులుగా కమీషన్ల కోసమే పని చేస్తున్నారని వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల




ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ప్రైవేటు పరిశ్రమల్లో స్థానికులకు 95శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు.రాజీవ్ యువవికాసం పేరిట 5 లక్షల మంది నిరుద్యోగులకు వ్యక్తిగత రుణాలు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులకు 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు తులం బంగారం గృహలక్ష్మీ పథకం క్రింద రూ. 2500లు చెల్లించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు స్కూటీలు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ లో గెలిచి వస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారని మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్ర ఖమ్మం చేరుకుందని, మిగతా జిల్లాల్లో కూడా ఈ యాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధికార ప్రతినిధి గౌర బీరప్ప రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటాచారి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గంట్యాల నరసింహారావు కార్యదర్శి నూనె భాస్కరరావు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కె జానీ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాకలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది విషయం మన యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో ఆవుల కళేబరాలు తరలిస్తున్న వాహనాలు తరచుగా వెళ్తున్నాయి ఈ వాహనాలు ఉదయం మరియు రాత్రి వేళల్లో ఎక్కువగా సంచరిస్తూ దుర్వాసనతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని కలిగిస్తున్నాయి ముఖ్యంగా పోలీసు శాఖ పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ వాహనాలు నియంత్రణ లేకుండా తిరుగుతున్నాయి వెంటనే గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని మేము కోరుకుంటున్నామని ఈ పరిస్థితి ప్రజా ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తూ భక్తుల మనోభావాలను కూడా దెబ్బతీస్తుందని అందువల్ల ఈ అంశంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది ఇలాంటి వాహనాలపై పోలీసుల పర్యవేక్షణ బలోపేతం చేయాలని చట్ట విరుద్ధంగా మాంసం లేదా కళేబరాలను తరలించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టడం వంటి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురీ అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,జిల్లా కోశాధికారి సోమనర్సయ్య , పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మంగు నర్సింహ రావు, ఆకుతోట రామకృష్ణ, దయ్యాలు కుమార్, కొల్లుజు శ్రవణ్ , కనుకుంట్ల రమేష్,కట్టామోజు ఉష కిరణ్, పాల్గొనడం జరిగింది

## భువనగిరి పట్టణంలో ఐకెపి సెంటర్లు ప్రారంభించాలి

**సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** భువనగిరి పట్టణంలో ఐకెపి సెంటర్లు ప్రారంభించాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ భువనగిరి పట్టణంలో ఐకెపి సెంటర్లు ఇంతవరకు ప్రారంభించలేదు రైతులు ధాన్యాన్ని వరి కోతలు కోసి ఐకెపి సెంటర్లకు తీసుకురావడం జరిగింది 20 రోజులైనా ఖరీదు చేయకపోవడం రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ వారం రోజుల నుండి వర్షాలు ఎప్పుడు వస్తున్నాయో ఎప్పుడు ఎండ కొడుతున్నాయో రైతులు ఆందోళన చెంది ఆరబోసిన ధాన్యాన్ని పట్టాలకు మరియు రోజువారి కూలీలకు అధిక భారం అదనంగా రైతులపై పడుతున్నది ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని గ్రీవెన్స్ డే లో కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కార్యవర్గ సభ్యులు కల్లూరి నాగమణి కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య బండి రవి పర్వత్ బాలకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18 ఎస్సీలకు 14 ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75 అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు.దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.లక్కీ డ్రాలో అదృష్టం



వరించి మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు.వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు మొబైల్ టాయిలెట్లు వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి జనార్ధన్ రెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి నాగేంద్ర రెడ్డి సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి తిరుపతి ఎక్సైజ్ సిఐ కృష్ణ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సిపిఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాడనికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ మండల కార్యాలయంలో మండల కౌన్సిల్ మరియు ముఖ్య కార్యకర్తల సమవేశం ను రాయల మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ వందేండ్ల చరిత్రను నిర్వహించిన ఉద్యమాలను చేపట్టిన ప్రజా పోరాటాలను వాడవాడలో గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన అనేక ప్రజా పోరాటాలను చేసి విజయాలను అందించిన సిపిఐ వందేళ్ల ఘన చరిత్ర నేటి తరానికి ఇంటింటికి గడపగడపకు అందించటంతో పాటు యువతరంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించడమే శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు. అఖిల భారత స్థాయి సిపిఐ 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలను మన ఖమ్మం లో నిర్వహించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. డిసెంబర్ 26 న జరిగే శతాబ్ది ఉత్సవాలు ముగింపు సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి పాలపాటి అశోక్ కౌన్సిల్ సభ్యులు పోలంపల్లి నారాయణ చావా గణపతి తమ్మిశెట్టి మమత సత్తార్ వల్లాల కృష్ణ బాలిన కృష్ణంరాజు అలేటి మహేష్ మేకల పుల్లయ్య కాశాబోయిన అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## మైలర్ దేవ్ పల్లి ప్రైమరీ స్కూల్ సమస్యలు పరిష్కరిస్తా కార్పొరేటర్.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి ప్రైమరీ స్కూల్ లో అభివృద్ధి పనులలో భాగంగా మౌలిక సదుపాయాలు ప్రహరీ గోడ కోసం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మైలర్ దేవ్ పల్లి ప్రైమరీ స్కూల్ లో నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీఇచ్చారు. పిల్లలకు త్రాగునీరు వాష్రూమ్స్, వసతులను అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా స్కూల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ విద్యార్థులు కావలసిన పౌష్టిక ఆహారం మరియు సంబంధించిన క్రీడా ప్రాంగణం తదితరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. వీలైనంత త్వరగా చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి మాట్లాడి అవసరమైతే కలెక్టర్ తో మాట్లాడి స్పెషల్ ఫండ్ రిలీజ్ చేయించి అన్ని విధాలుగా స్కూల్ రూపురేఖలు మార్చే విధంగా స్కూల్ రూపకల్పనకు సంబంధించిన ప్రతి పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ జవహర్లాల్, ఉపాధ్యాయ సిబ్బంది , మన్మోహన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి చిన్న సోమ గణేష్ , శంకర్ రెడ్డి జిహెచ్ఎంసి సిబ్బంది జిహెచ్ఎంసివర్కి ఇన్స్పెక్టర్ రాహుల్ జిహెచ్ఎంసి జవాన్ శేఖర్ సంగీత రామ్కీ సిబ్బంది శేఖర్ మరి పరిసర స్థానికులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు అండగా చంద్రన్న ఫౌండేషన్

**చంద్రన్న ఫౌండేషన్ ఆద్వర్యం లో లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 20 సిమెంట్ బస్తాల పంపిణీ**

**హాజరైన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఒక్కొక్కరికి 20 సిమెంట్ బస్తాల పంపిణీ**




**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఖానాపూర్ గ్రామానికి చెందిన డొంకనీ గోపి గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తన తండ్రి డొంకని చంద్రయ్య గౌడ్ అనారోగ్యం తో మృతి చెందడం తో , తండ్రి కొరిక ఆలోచన మేరకు కుమారులు శ్రీ డొంకని చంద్రన్న సేవా ఫౌండేషన్ ను ఏర్పాటు చేసారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఖానాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చంద్రన్న ఫౌండేషన్ ఆద్వర్యం ఒక్కొకరికి 20 సిమెంట్ బబస్తాలను అందజేశారు. సిమెంట్ బస్తాలను పంపిణీ చేస్తున్నందుకు , గ్రామానికి సేవ చేస్తున్నందుకు చంద్రన్న వారసులుగా గోపి గౌడ్, శ్రీనివాస్ గౌడ్ లను ఎమ్మెల్ మల్రెడ్డి రంగారెడ్డి , గ్రామస్తులు , పలువురు నాయకులు అభినందించారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిన అందరూ సద్వినియోగ పరచుకోవాలని , నియోజక వర్గ అభివృద్ధి ధ్యేయం గా పని చేస్తున్నామని , ప్రస్తుతం లబ్ధిపొందిన వారు పూర్తి చేసిన అనంతరం , మరో 40 ఇళ్లను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు ఎవరైనా వారందరికీ సిమెంట్ బస్తాలను ఉచితంగా అందజేస్తామని ఫౌండేషన్ ఛైర్మన్ గోపి గోపి గౌడ్, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామం లో త్రాగు నీళ్ళకోసం త్వరలో ఉచితంగా ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేస్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి చంద్రన్న ఫౌండేషన్ ఎంతో సహాయ పడుతుందని అన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్దే నాధ్యేయం..

**ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సుందరీకరణ పనులపై పలు శాఖల అధికారులతో ఈరోజు చెరువు కట్టను పరిశీలించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు.రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం చెర్వు కట్ట రూపు రేకలు మారుతాయని, రూ. 18 కోట్ల వ్యయం తో చెరువు కట్ట సుందరీకరణ పనులు చేపట్ట నున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. నియోజకవర్గం లో వందలాది కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం నా బాధ్యత అని,ఇబ్రహీంపట్నం చెరువు కట్ట పైన జరుగు తున్న ప్రమాధాలను నివారించే క్రమం లో ఉప్పరిగూడా కూడలిలో అండర్ పాస్ లేదంటే ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఇరిగేషన్,ఎస్ఈ శ్రీనివాస్, ఆర్%ఙ%బీ,ఎస్ఈ రవిశంకర్, హెచ్ ఎం డిఏ ఈఈ రజిత, హెచ్ ఆర్డిసిఎల్ ఈఈ మహబూబ్ మియా, పి ఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, మున్సిపల్,కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఎమ్మార్వో అనిత, ఏసీపీ రాజు, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ సీఐ మహేందర్ రెడ్డి అధికారులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

